విశాలాంధ్ర గురువారం 13 జూలై 2023

విశాలాంధ్ర కృష్ణా జిల్లా

'నేతన్న నేస్తం'లో నిజమైన చేనేత కార్మికులకు అన్యాయం : కట్టా

విశాలాంధ్ర-పెడన : చేనేతనే జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్న నిజమైన చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 'నేతన్న నేస్తం' పథకంలో అన్యాయం జరుగుతుందని చేనేత కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టా హేమసుందరరావు ఆగ్రహం వ్యక్తం చేశాడు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సిబ్బంది చేసిన తప్పిదాలకు చేనేత కార్మికులు నష్టపోతున్నారని, సాంకేతిక తప్పిదాలు చూపిస్తూ అవి డిలీట్ కావడం లేదని నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. ఇది సమంజసం కాదని, దీనిపై ఉన్నత అధికారులు వెంటనే స్పందించి వీటిపై విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలని, చెప్తూ నేతన్న నేస్తం అర్హుల జాబితాలో అన్ని అర్హతలు ఉన్న చేనేత కార్మికుల పేర్లు కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. మంత్రి జోగి రమేష్ చేనేత కార్మికులకు న్యాయం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

పోలీస్ స్టేషన్‌లో హైటెన్షన్

-బిల్డింగ్ ఎక్కి దూకుతానని యువతి బెదిరింపు
-చాకచక్యంగా కిందకు తీసుకొచ్చిన పోలీసులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం) : విజయవాడ భవానీపురం పోలీస్ స్టేషన్‌లో హైటెన్షన్ నెలకొంది. ఓ యువతి పోలీస్ స్టేషన్ బిల్డింగ్ ఎక్కి దూకుతానని బెదిరించింది. భవానీపురం పోలీస్ స్టేషన్‌లో బుధవారం జరిగిన ఘటనలో పోలీసులు అరగంట సేపు ఉక్కిరిబిక్కిరయ్యారు. వివరాల్లోకి వెళ్లితే హైదరబాద్‌కు చెందిన యువతి(20) వారం రోజులుగా వెలంపల్లి కాలనీలోని ఓ ఫ్లాట్ భవనం పైన రాత్రి పూట నిద్రపోతుందని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఉదయం పోలీసులు వెలంపల్లి కాలనీలో ఉన్న ఆ యువతిని పట్టుకుని స్టేషన్‌కు తీసుకువచ్చారు. లిఫ్ట్ ద్వారా పోలీస్‌స్టేషన్ రెండవ అంతస్తులోకి వెళ్లింది. వెళ్లిన వెంటనే ఆ యువతికి మెట్ల మార్గంలో నుండి భవనంపై పరుగులు తీసీ పైకి ఎవరూ రాకుండా గేట్ వేసేసింది. పిట్ట గోడ ఎక్కి దూకుతానని బెదిరించింది. ఎక్కడ దూకుతుందోనని పోలీసులు కింద పట్టా పట్టుకుని నిలబడ్డారు. మరో పోలీసు అద్దాల పగలకొట్టి భవనం పైకి వెళ్లాడు. చాకచక్యంగా ఆ యుతిని కిందకు దించారు. ఆమె వద్ద వివరాలు సేకరించి హోమ్స్‌కు తరలించారు. దీంతో భవానీపురం పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు.

అక్రమ గనులు, మట్టి తవ్వకాలపై స్పందించండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లాలో తరచూ అక్రమ గనులు, మట్టి తవ్వకాలపై వార్తా కథనాలు వస్తున్నాయని వాటిపై సంబంధిత తహసిల్దార్లు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డి ఆర్ ఓ ఎం వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అక్రమ గనులు మట్టి తవ్వకం, జగనన్న సురక్ష జగనన్నకు చెబుదాం విద్యా వ్యవస్థ బలోపేతం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ గనులు, మట్టి తవ్వకాలపై ప్రత్యేక దృష్టి సారించి నియంత్రించాలని బాధ్యులైన వారిపైన తగిన చర్యలు తీసుకోవాలని ఇదివరకే స్పష్టం చేశారని, అయినా తరచూ అక్రమ గనులు, మట్టి తవ్వకాలపైన వార్తా కథనాలు ప్రచురితమవుతున్నాయన్నారు. ఈ విషయం తీవ్రంగా పరిగణించాలన్నారు. ఇకపై సంబంధిత తహసీల్దారులు వార్తా కథనాలు రాగానే ఎప్పటికప్పుడు తక్షణమే స్పందించి ఆయా ప్రదేశాలను పరిశీలించి విచారణ చేపట్టి వాస్తవ విషయాలతో నివేదిక కలెక్టరేట్ కు సమర్పించాలన్నారు. వాస్తవం కానిపక్షంలో వార్తా కథనాలను ఖండిస్తూ వివరణలు సంబంధిత వార్తా పత్రికలకు పంపాల్సి ఉంటుందన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బడ్డీ కొట్టు సాయం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలం లోని నాగపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఇంటింటికి తిరుగుతున్న సమయంలో కడు పేదరాలైన గొట్టుముక్కల భాగ్యమ్మ తన జీవనోపాధి విషయమై బతకటానికి బడ్డీ కొట్టు సాయం చేయమని ఎమ్మెల్యేని కోరగా స్పందించిన ఎమ్మెల్యే తన సొంత నిధులు రూ.30 వేలతో బడ్డీ కొట్టు ప్రత్యేకంగా చేయించి ఆ పేద మహిళ కొద్దిపాటి వ్యాపారం చేసుకొనుటకు సహాయం చేశారని సర్పంచ్ నాగదేసి సుబ్రహ్మణ్యం బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, సచివాల యాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, పాములపాడు సర్పంచ్ ప్రత్తిపాటి హర్షవర్ధన్, మాజీ ఎంపీటీసీ కుమ్మరి రాజేష్, కాకి కోటేశ్వరరావు, రాజ బోయిన రాంప్రసాద్, చిగురుపాటి శ్రీధర్, వాలంటీర్ చల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మువ్వ మండల అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలలో భాగంగా బుధవారం రూ.10 వేల విలువగల పుస్తకాలు, పెన్నులు, జామెంట్రీబాక్సు పెన్సిళ్లు విద్యార్థులకుపంపిణీ చేశారు. డి ఎం ఆఫ్ కూచిపూడి, ఎస్ ఎం ఆఫ్ కూచిపూడి మండల పరిషత్ ఎలిమెంటరీ పాఠశాలలలోని విద్యార్థినీ విద్యార్థులకు, పెదపూడి ఎంపీయూపీ పాఠశాలలోని దళిత విద్యార్థులకు ఈ పంపిణీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మొవ్వ వివిఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల మణి ప్రసాద్ పాల్గొని విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి ఒక్క విద్యార్థి చదువుకొని ఉన్నతులుగా ఎదగాలనిముఖ్యంగా దళిత విద్యార్థులు భారత రాజ్యాంగ నిర్మాత భారత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నుఆదర్శంగా తీసుకుని ఉన్నత విద్యావంతుల కావాలని తద్వారా సమాజంలో వారికి గుర్తింపు గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు పాగోలు రమేష్ బాబు, కొప్పుల రాజేంద్ర, బండి సహదేవుడు, కైలా రామారావు, అన్నవరపు రవి, ముంబైజయరాజు, చిగురుపల్లిసుబ్రహ్మణ్యం లతోపాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సంక్షేమ ఫలాలు సద్వినియోగం చేసుకోవాలి : కమిషనర్

విశాలాంధ్ర - గుడివాడ : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పలాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. బుధ వారం స్థానిక 25వ వార్డులోని సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు మండలి హనుమంతరావు, స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు పాలేటి శివసుబ్రహ్మణ్యం (చంటి), వైసీపీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్(పసి)లతో కలసి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ పలు దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న 11 రకాల ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పేదలకు వరం : ఎమ్మెల్యే సింహాద్రి

విశాలాంధ్ర-అవనిగడ్డ : జగనన్న సురక్ష పేదల పాలిట వరం అని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. అవనిగడ్డ 3 వసచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం ఇన్‌చార్జ్ ఎం.పి.డి.ఒ పి శైలజా కుమారి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పాల్గొని ప్రసంగించి సచివాలయ పరిధిలో అర్జీలు సమర్పించుకున్న వారికి ధృవపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి తుంగల సుమతీ, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీ నారాయణ, సర్పంచ్ గౌరుముచ్చు ఉమా, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వర రావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, ఎం.పి.టి.సి లు గోళ్ళ కృష్ణకుమారి, తోట గణేష్, వార్డు సభ్యులు పడమటి రాజ్యలక్ష్మీ, షేక్ ఖాసీమ్ సాహెబ్, తహశీల్దార్ ఎల్ శివరామకృష్ణ, కార్యదర్శి తోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అన్నపరెడ్డికి మండలి పరామర్శ

విశాలాంధ్ర-అవనిగడ్డ : మాజీ సమితి అధ్యక్షులు మాజీ సర్పంచ్, దివి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, లంకమ్మ అమ్మవారి దేవస్థాన మాజీ చైర్మన్ అన్నపరెడ్డి సత్యనారాయణను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2 వేల కిలో మీటర్లకు చేరుకున్న సందర్భంగా మంగళవారం రాత్రి అవనిగడ్డ నియోజకవర్గంలో మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో సంగీభావ యాత్ర చేపట్టారు. మూడవ వార్డు గుర్రపు చెరువు మీదుగా సంఘీభావ యాత్ర వెలుతున్న సమయంలో మండలి బుద్ధప్రసాద్ అన్నపరెడ్డి సత్యనారాయణ స్వగృహానికి వెళ్ళి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీసారు. ఆయనతో పాటుగా తెలుగు దేశం పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, మాజీ ఉపసర్పంచ్ అడపా శ్రీనివాసరావు, మాజీ ఎం.పి.టి.సి సభ్యులు అన్నపరెడ్డి లక్ష్మణరావు, విశ్వనాధుని మురళి కృష్ణ, పలువురు పాల్గొన్నారు.

'భవిష్యత్తుకు గ్యారెంటీ' జయప్రదం చేయండి : మండలి

విశాలాంధ్ర-మోపిదేవి : భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్రను జయప్రదం చేయాలనీ మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం మోపిదేవి లోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "భవిష్యత్తుకు గ్యారెంటీ" బస్సు యాత్ర శనివారం అవనిగడ్డ నియోజకవర్గానికి చేరుకుంటుంది, బస్సు యాత్రలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే జగన్ ఇచ్చే సంక్షేమ పథకాలను అన్నిటినీ తీసేస్తారని వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని, కానీ, జగన్ అమలుపరుస్తున్న సంక్షేమ పథకాల కంటే చంద్రబాబు నాయుడు రాజమండ్రిలో జరిగిన మహానాడు లో ప్రకటించిన మినీ మేనిఫెస్టో ద్వారానే ఎక్కువ లబ్ధి పేదలకు లభిస్తుందని అన్నారు. 200 రూపాయల పెన్షన్ ని 2000 రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడిది మాత్రమేనని అన్నారు. శనివారం ఉదయం 9 గంటలకు ఘంటసాల మండలం శ్రీకాకుళం లోని శ్రీకాకులేశ్వరస్వామి దేవాలయంలో పూజల అనంతరం ఘంటసాల, చల్లపల్లి, మోపిదేవి, అవనిగడ్డ, నాగాయలంక మీదుగా కోడూరు మండలానికి చేరుకుంటుందని, యాత్రని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి మండల సీనియర్ నాయకులు రావి నాగేశ్వరరావు, జి.శివరామకృష్ణ, రావి రత్నగిరి పాల్గొన్నారు.

పాడి రైతుల అభ్యున్నతికి జగనన్న పాల వెల్లువ

విశాలాంధ్ర-మచిలీపట్నం : సహకార డైరీ రంగాన్ని బలోపేతం చేసేందుకు తద్వారా మహిళల ఆర్థిక పరిపుష్టికి కృషి చేసేందుకు జగనన్న పాల వెల్లువ ఎంతో దోహదపడుతుందని కృష్ణా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. బుధవారం మధ్యాహ్నం మచిలీపట్నం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ జగనన్న పాలవెల్లువపై జిల్లా పశుసంవర్ధక సంయుక్త సంచాలకులు ఎం.దినకర్ శామ్యూల్, డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్, జిల్లా సహకార బ్యాంక్ అధికారి ఫణి కుమార్ తదితర శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ,పాల వెల్లువ కార్యక్రమంనకు ప్రారంభం నుండీ మంచి స్పందన వచ్చిందన్నారు. జగనన్న పాల వెల్లువ పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను మహిళా పాడి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగేలా సమావేశాలు ఏర్పాటుచేసి వివరించాలన్నారు. కృష్ణా జిల్లాలో పాలు ఇచ్చే పశువుల సంఖ్య 2 లక్షల 70 వేల 565 ఉన్నాయన్నారు, అలాగే పాల సేకరణ కేంద్రాలు జిల్లాలో 422 ఉండగా అత్యధిక శాతం మంది పాడి రైతులు విజయ డైరీకు పాలు విక్రయిస్తున్నారన్నారు. అమూల్ పాల సేకరణ కేంద్రాల జిల్లాలో 580 ఏర్పాటు చేయాలని ఉద్దేశించగా, కేవలం బాపులపాడు మండలంలో 10 గ్రామాలలో అమూల్ పాల కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. కృష్ణాజిల్లాలో 8 మండలాల్లో 69 పాల సేకరణ కేంద్రాలు గుర్తించి, రోజుకు 6200 లీటర్ల పాలను సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. అమూల్‌కు మిగతా సంస్థలకు మధ్య తేడా ఏమిటీ అనేది అందరం గుర్తుపెట్టుకోవాలని, పాల నుంచి చాక్లెట్లు తయారుచేసే వ్యవస్థ అమూల్‌కు ఉందని పాల ప్రాసెసింగ్‌లో దేశంలోనే మొదటి స్థానం అమూల్ సంస్థదే అన్నారు ప్రపంచంలోనే 8వ స్థానంలో ఉన్న సంస్థ అమూల్. దీనికి యజమానులు అంటూ ఎవరూ ఉండరని , పాలుపోసేవారే యజమానులని. అంతేకాకుండా మిగిలినవారితో పోల్చితే.. అమూల్ సంస్థ పాలకు ధర అధికంగా ఇస్తుందన్నారు. శ్రీనిధి, చేయూత లబ్దిదారులను పాడి పశువులను కొనేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. జగనన్న పాలవెల్లువకు సంబంధించి ఏపిడిడిసిఎఫ్, పశుసంవర్ధక శాఖ, సెర్ప్, పంచాయతీరాజ్, డీఆర్‌డిఎ, సహకార శాఖ, జిల్లా యంత్రాంగం, అమూల్ సాంకేతిక విభాగం సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా చూడాలన్నారు.

మండుతున్న కూరగాయల ధరలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రస్తుతం భారీ వర్షాలతో కూరగాయల ధరలు మండుతున్నాయి. సామాన్యులు కొనలేని పరిస్థితి నెలకొంది.వర్షాలు భారీగా కురవడంతో కూరల మొదళ్ళు, కాయలు నీటిలో మునిగి పోయి కుళ్ళిపోవడంతో ధరలు పెరిగాయని వ్యాపారస్తులు అంటున్నారు. ఇటు కూరగాయల, ఆకుకూరలు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మార్కెట్‌కి రూ.100 తీసుకువెళ్ళితే మూడు రకాల కూరలు అర కేజీ మించి చేతికి రావడం లేదని వాపోతున్నారు. ముళ్ళపూడి, కూడేరు, ఐనపూరు చోరగుడి గ్రామాల్లో పండించిన కూరలు కూచిపూడి, ఉయ్యూరు మార్కెట్లుకి వస్తున్నారు. అక్కడ రైతులు దగ్గర తక్కువ ధరకుకొని వినియోగదారులకు ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని ఆరోపిస్తున్నారు. మండలంలో సుమారు 300 ఎకరాల్లో కూరగాయల సాగు జరుగుతోంది. మండలానికి కూచిపూడి ఉయ్యూరులో రైతు బజారులు ఉన్నాయి. కానీ మధ్య దళారులతో నాణ్యమైన కూరగాయల ప్రైవేటు వ్యాపారులకు, నాసిరకం కూరగాయల రైతుబజారుకి తరలిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నిరుపేదల ఆశాకిరణం జగనన్న సురక్ష

విశాలాంధ్ర-బంటుమిల్లి : నిరుపేదల సంక్షేమానికి జగనన్న సురక్ష కార్యక్రమం ఆశాకిరణంగా పనిచేస్తుందని బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చినబాబు, జడ్పిటిసి మలిశెట్టి వెంకటరమణ అన్నారు. మండల పరిధిలోని బంటుమిల్లి 1, మణిమేశ్వరం సచివాలయాల్లో తహశీల్దార్ ఎం సత్యనారాయణ, ఎంపిడిఓ స్వర్ణభారతి ఆధ్వర్యంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యతిథులుగా పాల్గొని మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం నిరుపేదల జీవితాలకు వరంగా మారిందని అన్నారు. 11 రకాల ప్రభుత్వ కార్యక్రమలు పేదల ఇంటి ముంగిటకు వచ్చి సంక్షేమ ఫలాలను అందజేస్తున్నాయన్నారు. బంటుమిల్లి 1 సచివాలయంలో గ్రామ సర్పంచి వెంట్రప్రగడ కృష్ణవేణి చేతుల మీదుగా అర్హులైన 298 మందికి ,మణిమేశ్వరం గ్రామ సచివాలయంలో మాజీ సర్పంచి దింటకుర్తి మధుసూధనరావు చేతుల మీదుగా అర్హులైన 222 మందికి వివిద ప్రభుత్వ ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈఓపిఆర్డీ దాసరి శ్రీనివాసరావు, వైసిపి మండల పార్టీ అద్యక్షులు మలిశెట్టి రాజబాబు, స్థనం మహేష్, స్థనం సతీష్, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

విశాలాంధ్ర-ఘంటసాల: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టిందని ఘంటసాల ఎఎంసి ఛైర్మన్ వేమూరి వెంకట్రావు అన్నారు. ఘంటసాల మండలం పాపవినాశనం గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలోని పాపవినాశనం, గోగినేనిపాలెం గ్రామాలకు చెందిన ప్రజలకు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, సీసీఆర్సీ కార్డులు, ఆధార్ తో ఫోన్ నెంబర్ అనుసంధానం, తదితర 348 సర్టిఫికెట్లను ప్రజా ప్రతినిధులు, అధికారుల చేతులు మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తుమ్మల మురళీ కృష్ణ, వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్ర బాబు, పాపవినాశనం, తెలుగురావుపాలెం సర్పంచ్లు కుంపటి అనిత, రాచూరి ప్రసాద్ బాబు, ఘంటసాల మండల సచివాలయాల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, గోగినేనిపాలెం ఉప సర్పంచ్ గణపనేని వెంకటేశ్వర రావు, వైసీపీ మండల బీసీ కన్వీనర్ డొక్కు అర్జున రావు, ఘంటసాల ఎఎంసి మాజీ డైరెక్టర్ కుంపటి శరత్ బాబు, తహసీల్దార్ బి.రామా నాయక్, ఈఓపిఆర్డీ గుత్తికొండ కిషోర్, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ కె.శ్రీనివాసరావు, రెవెన్యూ, మండల, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

విశాలాంధ్ర-విజయవాడ: : పర్యావరణాన్ని పరిరక్షిస్తే అది ప్రజలను కాపాడుతుందని జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) మేనేజర్ టెక్నికల్ కె.లత అన్నారు. ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం విజయవాడ సమీపంలోని పాతపాడు , అంబాపురం వద్ద ఎన్‌హెచ్‌ఏఐ , మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పరిసర పాఠశాలల విద్యార్థులు, ఎన్‌హెచ్‌ఏఐ, ఎంఈఐఎల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రోజు రోజుకు వాహనాల వినియోగం పెరిగిపోతున్న నేపథ్యంలో కాలుష్యం ఎక్కువ అవుతుందని లత అన్నారు. కాలుష్యం వల్ల ప్రజలు అనేక రకాల వ్యాధులకు లోనవుతున్నారని, స్వచ్ఛమైన గాలిని పీల్చటం వల్ల సగం వ్యాధులు దరిచేరవని చెప్పారు. ప్రజలు వ్యాధులకు దూరంగా ఉండాలంటే మొక్కలు నాటి అవి పెరిగి పెద్దవి అయ్యి స్వచ్ఛమైన గాలిని అందించేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యక్తిగత, రవాణా వాహనాల వినియోగం తప్పనిసరి అయిపోయిన తరుణంలో జాతీయ రహదారుల వెంట ప్రాధికార సంస్థ మొక్కల పెంపకానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రహదారుల వెంట కాలుష్యం తగ్గించటంతో పాటు వాహనదారులను ఎండాకాలంలో వేడి నుంచి మొక్కలు కాపాడుతాయన్నారు. మొక్కలను పెద్ద సంఖ్యలో నాటితే వాతావరణ సమతుల్యత ఏర్పడి వర్షాలు సకాలంలో కురుస్తాయని, సమాజంలోని అన్ని వర్గాలకు ముఖ్యంగా అందరికి ఆహారాన్ని అందించే రైతాంగానికి ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. ఎంఈఐఎల్ విజయవాడ బైపాస్ రోడ్ ప్రాజెక్ట్ జనరల్ మేనేజర్ ముళ్ళపూడి చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ ప్రాజెక్టల పరిధిలో మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

191 మందికి సర్టిఫికెట్లు పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : జగనన్న సురక్ష ద్వారా గ్రామాలలోని కుటుంబాలకి అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లు ఏ విధమైన ఇబ్బందులు పడకుండా సభల ద్వారా అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి లక్ష్యం అని మండల సచివాలయసచివాలయ కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో వాలంటీర్ల ద్వారా దరఖాస్తులు దాఖలు చేసుకున్న 191 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గారపాటి భాగ్యలక్ష్మి, ఎండిఓ జి సుధా ప్రవీణ్, తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, సచివాలయ గ్రేడ్ ఫైవ్ కార్యదర్శి ఉప్పాల వరప్రసాద్,సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

762 మందికి ధృవపత్రాలు అందజేత

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి లో జగన్న సురక్ష కార్యక్రమంలో బుధవారం 762 మంది గ్రామ సర్పంచి, యం ఆర్ ఈ నరసింహారావు అందజేశారు.గ్రామంలో 792 మంది అర్జీలు పెట్టగా 762 మందికి అర్హత పాత్రలు అందజేసామని అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కాజలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలం కాజ గ్రామంలో బుధవారం అధికారులు, ప్రజా ప్రతినిధులుతో కలిసి పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ 'గడపగడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలతోపాటు ఆయా కుటుంబాలకు ప్రభుత్వం లభిస్తున్న పథకాలకు సంబంధించిన వివరాలతో కూడిన పుస్తకాలను పంపిణీ చేసి జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు చేయూతనివ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మందా శ్రీనివాసరెడ్డి, పంచాయతీ గ్రేడ్1 కార్యదర్శి ఏ డి వి ఎల్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు, అధికార పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

అన్నదానానికి రూ.16,116 విరాళం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో అన్నదానానికి జగయ్యపేట మండలం గౌరవరం గ్రామస్తులు ముత్తవరపు నరసమ్మ జ్ఞాపకార్థం ముత్తవరపు నరసింహారావు భార్య కృష్ణకూమరి రూ.10,116, తెలంగాణ రాష్ట్రం హైదరాబాదుకు చెందిన గోరంట్ల ప్రణీత్ రూ.6000 అమ్మవారి నిత్యాన్నదానానికి ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవ రావు అందజేశారు. వారికి అమ్మవారి ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి జంగం ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

దేవ ముసలయ్య జీవితం ఆదర్శనీయం

ఆరో వర్ధంతి సభలో రామ్ ప్రసాద్

విశాలాంధ్ర-విజయవాడ: కమ్యూనిస్టు సీనియర్ నేత దేవ ముసలయ్య జీవితం యువతకు ఆదర్శమని ప్రముఖ న్యాయవాది రామ్ ప్రసాద్ అన్నారు. పాత తూర్పుగోదావరి జిల్లా దిండి గ్రామానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు దేవ ముసలయ్య 6వ వర్ధంతి సభ బుధవారం విజయవాడలోని వెన్నెల స్కాన్ సెంటర్‌లో జరిగింది. సభకు డా.సదానందం అధ్యక్షత వహించారు. డా.సుజాత ముందుగా దేవ ముసలయ్య ఉద్యమ జీవితం, కుటుంబానికి, సమాజానికి, పార్టీకి చేసిన సేవను వివరించారు. రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ దేవ ముసలయ్య జీవితం యువతరానికి ఆదర్శప్రాయమన్నారు. పార్టీ నిర్బంధ కాలంలో 14 ఏళ్ల వయస్సులోనే ఆయన జైలు జీవితం గడపవలసి వచ్చిందన్నారు. ఆ సమయంలోనే సాహిత్యం బాగా చదివి దేశసేవకు అంకితం కావాలని నిర్ణయించుకున్నారన్నారు. తనలానే తన కుటుంబం కూడా సమాజానికి, దేశానికి సేవచేయాలని ప్రోత్సహించారన్నారు. ఇటీవల మరణించిన దేవ మంగాయమ్మ ముసలయ్య అడుగుజాడల్లో నడిచి తమ శాయశక్తులా సమాజసేవ చేశారన్నారు. కుమార్తె డా.సుజాత, కుమారులు దేవ రాజేంద్రప్రసాద్, దేవ రాధాకృష్ణ కూడా తల్లిదండ్రులు బాటనే నడుస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సీనియర్ కమ్యూనిస్టు నేతలు కోటేశ్వరరావు, వర్మ తదితరులు ప్రసంగిస్తూ ముసలయ్యకి నివాళులు అర్పించారు. సభలో సత్యనారాయణ, విజయలక్ష్మీ, మున్నీ, లక్ష్మీ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులు ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : గుడివాడు చల్లపల్లికే కొత్తపాలెం ఆర్ అండ్ బి రోడ్ లో మొవ్వ మండలంలో శిదిలమైన రహదారి ప్రాంతంలో మరమ్మతు పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ చొరవతో మంజూరైన రూ. 20 లక్షల నిధులతో ఆర్అండ్‌బి శాఖ ఈ మరమ్మతులను చేపట్టింది. దేనితో ప్రక్కల ద్వారా గోతులు వద్ద పికింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భూమి పూజ చేసి ప్రారంభించిన ఈ పనులలో జడ్పిటిసి రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, కూచిపూడి పిఏసిఎస్ అధ్యక్షురాలు కైలశ్రీవల్లి, సర్పంచులు తాతా రజిని (పెదపూడి), వాకా బాలకృష్ణ (యద్దనపూడి), కొండవీటి అపరబాలేశ్వరరావు (కూచిపూడి సర్పంచ్ భర్త), లతోపాటు ఆ పార్టీ శ్రేణులు కైలా రమేష్, తాతా రాంబాబు, గొరుముచ్చు రాజేష్, అయ్యంకి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి జగనన్న సురక్ష

జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర నాయక్

విశాలాంధ్ర-ఘంటసాల : ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హులైన ప్రతి ఒక్కరికి జగనన్న సురక్ష అని జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర నాయక్ అన్నారు. ఘంటసాల మండలం చినకళ్ళేపల్లి గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చినకళ్ళేపల్లి, వేములపల్లి గ్రామాల పరిధిలో కుల, ఆదాయ పత్రాలతో పాటు సీసీఆర్సీ, ఆధార్ కార్డుతో ఫోన్ నెంబర్ అనుసంధానం, తదితర 348 పత్రాలను అధికారులు, ప్రజా ప్రతినిధుల చేతులు మీదగా పంపిణీ చేశారు. అనంతరం డిపిఓ నాగేశ్వర నాయక్ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల పత్రాలను అర్హులైన వారందరికీ అందించడం మంజూరు చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ రాజాబాబు సూచనలు మేరకు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామ సర్పంచ్ గుత్తికొండ రామారావు మాట్లాడుతూ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా స్పందించిన డిపిఓ జిల్లా కలెక్టర్, ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల ఎఎంసి చైర్మన్ వేమూరి వెంకట్రావు, జడ్పీటీసీ తుమ్మల మురళీ కృష్ణ, మండల సచివాలయాల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, మాజీ సర్పంచ్ సత్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

'రీసర్వే'కి రైతులు సహకరించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం పెదపూడి సచివాలయంలో ప్రారంభమైన జగనన్న భూహక్కు... భూ రక్ష ద్వారా నిర్వహించే ది సర్వే కార్యక్రమానికి రైతులు తమ భూముల సరిహద్దులు చూపించి సహకరించాలని రిసర్వే శాఖ, రెవిన్యూ శాఖ అధికారులు రైతులను కోరారు. మొవ్వ మండలం పెదపూడి సచివాలయంలో బుధవారం నిర్వహించిన ఈ సమావేశ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తాతా రజిని అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శివరామ ప్రసాద్, తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, రీ సర్వే కే శ్రీనివాసరావు, మండల సర్వేయర్ ఏ కిషోర్, పెదపూడి సచివాలయ సర్వేయర్ అబ్దుల్ అలీ, వీఆర్వో జె కోటేశ్వరరావు పాల్గొన్నారు. ప్రభుత్వం ఇంతకు మునుపుగా డ్రోన్ కెమెరాద్వారా సర్వే నిర్వహించిందని, ప్రస్తుతం సచివాలయసర్వేయర్లు వీఆర్వో భూములు వద్దకు వచ్చినప్పుడు సంబంధిత రైతులు తమ పొలాల పేపర్లతో సరిహద్దులు చూపించి తమ భూములకు సరిహద్దులు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

సమస్యల పరిష్కారానికే 'జగనన్న సురక్ష'

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ వంద శాతం సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందాలనే ప్రధాన ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తూర్పు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ దేవినేని అవినాష్, వీఎంసీ అదనపు కమిషనర్ కేవీ.సత్యవతి తెలిపారు. బుదవారం నాడు 8వ డివిజన్ గాయత్రినగర్ 272 సచివాలయం లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా 62,63,64,272,44 సచివాలయల ప్రజలకు 532 మందికి సర్టిఫికెట్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంలో అవినాష్ మాట్లాడుతూ అర్హత వుండి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందని వారికి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలు అందెటట్లు చర్యలు తీసుకొనేటట్లు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. ప్రజల వద్దకే పరిపాలనను తీసుకెళ్లి ప్రభుత్వ పథకాలు, సేవలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ,8వ డివిజన్ ఇంచార్జ్ యలమంచిలి జయ ప్రకాష్, వెంకటరామయ్య, నగర పాలక సంస్థ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రవిచంద్, వైస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు బజార్లలో రూ.50కే టమాటాలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు వినియోగదారులపై బారం పడకూడదనే ఆలోచనతో రైతు బజార్లలో సబ్సిడీపై టమాటాల విక్రయాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార ఫుడ్ ప్రోసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. విజయవాడలోని కృష్ణలంక రైతు బజార్‌లో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రూ.50కే సబ్సిడీపై టమాటాలను వినియోగదారులకు అందించే పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖర్లుతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బహిరంగ మార్కెట్లలో టమాటా ధరలు అధికంగా ఉండడంతో రాష్ట్రంలో రూ.50కే సబ్సిడీపై టమాటాను రైతుబజార్లలో విక్రయిస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా టమాటాల ఉత్పత్తి తగ్గడంతో బహిరంగ మార్కెట్లలో ధరలు పెరగడాన్ని దృష్టిలో పెట్టుకుని 600 టన్నులకుపైగా టమాటాను సేకరించి రూ.6 కోట్లు విక్రయాలు జరిపామన్నారు. బహిరంగ మార్కెట్లలో టమాట ధరలు రూ.98 నుండి రూ.124 వరకు ధర పలుకుతోందన్నారు. మదనపల్లి, పనమనేరు, ప్రాంతాల రైతులు వ్యాపారస్తుల నుండి కొనుగోలు చేసి దాదాపు రూ.3 కోట్లు సబ్సిడీ భరిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 103 రైతు బజార్లలో సబ్సిడీపై టమాటాను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమీషనర్ రాహుల్ పాండే, రైతు బజార్ల సీఇవో నందకిశోర్, నగర డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ, జేసీ డాక్టర్ పీ.సంపత్‌కుమార్, వైసీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, ఎస్టేట్ ఆఫీసర్ సీహెచ్.జాన్‌విక్టర్ పాల్గొన్నారు.

ప్రో ఫైనాన్స్ ప్రారంభంతో ఆఫ్‌లైన్ రిటైల్‌లో సంచనాలకు సిద్ధమైన అర్జూ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కన్స్యూమర్ డ్యూరబుల్ రిటైలర్ వ్యాపారాలను మరింత అద్భుతంగా తీర్చిదిద్దడానికి వారి వ్యాపారాలు మరింత ఎత్తుకు తీసుకెళ్లేందుకు అర్జూ ఇండియా సహాయం చేస్తుంది. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న బీటూబీ రిటైల్ టెక్ ప్లాట్‌ఫారమ్ అయినటువంటి అర్జూ ఇండియా తన ఫిన్‌టెక్ సర్వీసు ప్రో ఫైనాన్స్ ను ప్రారంభించినట్లు ప్రకటించింది. స్టోర్‌లో అమ్మకాలను మరింతగా పెంచడం, దుకాణదారులకు అధిక-విలువ ఉత్పత్తులను విక్రయించడం లాంటి విషయాల్లో ఎంతగానో ఉపకరిస్తుంది. పేమెంట్స్, కన్స్యూమర్ ఫైనాన్స్, బ్యాంక్ నేతృత్వంలోని ఆఫర్‌లను మిళితం చేసే వినూత్న చెక్‌అవుట్ సొల్యూషన్‌లను అందిస్తుంది. తద్వారా, రిటైలర్ లు తమ సవాళ్లని అధిగమించి వారి వ్యాపారాన్ని విస్తరించుకోవడానికి అర్జూ ఎంతగానో ఉపయోగపడుతుంది.

యూసీసీ బిల్లుపై అభ్యంతరం తెలపాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): యూసీపీ బిల్లు పై పార్లమెంట్‌లో అభ్యంతరం తెలిపాలని ఎంపీ కేశినేని శ్రీనివాసరావు(నాని)కు పశ్చిమ నియోజకవర్గ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. నల్ల చట్టం బిల్లును రాబోయే పార్లమెంట్ సమావేశాలలో అభ్యంత్రం తెలపాలని, ఈ నల్లచట్టం భరతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరి హక్కులను స్వేచ్ఛ స్వాతంత్రాన్ని హరించివేస్తుందని ముస్లిం మైనారిటీలు వ్యతిరేకస్తున్నారు. ఈ బిల్లుపై లా కమీషన్ జూలై 14వతేదీ వరకు దేశ ప్రజల అభిప్రాయాలు సేకరిస్తుందని పేర్కొన్నారు. కేశినేని శ్రీనివాస్ (నాని) గారు గతంలో ఎన్ఆర్‌సీ, సీఏఏ బిల్లు పై ఏ విధంగా ముస్లిం మైనారిటీల పక్షాన నిలబడ్డారో అదే విధంగా యూనిఫామ్ సివిల్ కోడ్ బిల్లు పై అభ్యంత్రం తెలిపాలని రాష్ట్ర మైనారిటీ నాయకులు, పార్లమెంట్ మైనారిటీ నాయకులు, పశ్చిమ నియోజకవర్గ మైనారిటీ నాయకులు విన్నపించారు.

భగ్గుమంటున్న నిత్యావసరాల ధరలు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో నిత్యావసర సరుకుల ధరలు భగ్గుమంటున్నాయని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ అన్నారు. ఏఐవైఎఫ్, మహిళా సమాఖ్య నగర కమిటీల ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని కోరుతూ బుధవారం చిట్టినగర్ సెంటర్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా దుర్గాంబ మాట్లాడుతూ మహిళలకు, ఆడపిల్లలకు రక్షణ కల్పిస్తానని, మద్యపానం పూర్తిగా నిషేధిస్తానని, మాట తప్పను మడమ తిప్పను అంటూ ఎన్నికలలో ప్రచారం చేసి అధికారంలోకి వచ్చాడని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అత్యాచారాలు వేధింపులు పెరిగాయన్నారు. మద్యం ఏరులై పారుతుందన్నారు. నిత్యవసర సరుకులు అన్ని పెరిగి మహిళలకు ఇబ్బందిగా మారిన ఈ ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. మహిళా యువజన సంఘాల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలలో ప్రజలు బాగా స్వాములు కావాలన్నారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదని, రైతుల ఆర్తనాధాలను ఆవేదనను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తానని, నిరుద్యోగ భృతి ఇస్తానని, సన్న బియ్యం ఇస్తానని, మాట తప్పారన్నారు. డిపో ద్వారా 14 రకాల నిత్యవసర సరుకులు అందచేయాలని కోరారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గాయకులు ఎస్‌కె నజీర్ టమాటా, ఉల్లి ధరల భారాలపై అభ్యుదయ గేయాలను ఆలపించారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్ డివి రమణబాబు, యువజన నాయకులు గుంజా క్రాంతి, పి ప్రవీణ్ కుమార్, సింగంశెట్టి మోహన్, ఏ రామకృష్ణ, సిహెచ్ శ్రీధర్, కే కిరణ్, బాయన రాము, మహిళా సమాఖ్య నాయకులు దుర్గాసి రమణమ్మ, డి పుష్పవతి, చింతాడ పార్వతి, ఆర్ అనసూయ, పడాల తవుడమ్మ, బంక ఝాన్సీ లక్ష్మి, రాజ్యలక్ష్మి, స్థానిక నాయకులు కరోతి వెంకటేశ్వరరావు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైద్యునికి అరుదైన గౌరవం

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : 2023 సంవత్సరానికి యు.కె లోని ఆక్స్ ఫర్డ్ లో నిర్వహించిన 106వ ఆక్స్ ఫర్డ్ ఆప్తాల్మాజికల్ కాంగ్రెస్‌లో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ స్థాపనాధ్యక్షులు డాక్టర్ గుళ్ళపల్లి ఎస్ రావు పాల్గొన్నారు. డాక్టర్ రాబర్ట్ డోయ్నె మొట్టమొదటి అధ్యయన నేత్రవిభాగమయిన ఆక్స్ ఫర్డ్ ఐ హాస్పిటల్ స్థాపకులు, ఆయన మరణానతరం 1917 సంవత్సరం నుంచి ఆయన గుర్తుగా యు.కె లోని ఆక్స్ ఫర్డ్ లో సెమినార్ నిర్వహిస్తు న్నారు. 106 సంవత్సరాల చరిత్రలో ఈ సదస్సులోభారతీయ ఆస్థల్మాలజిస్ట్ డాక్టర్ గుళ్ళపల్లి ఎస్ రావు మొదటిసారిగా ఉపన్యాసించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగం ఈ సదస్సుకు హైలైట్ అని డా.టిమోటి డాబ్స్ 106వ ఆక్స్ ఫర్డ్ ఆప్తాల్మాజికల్ కాంగ్రెస్ మాస్టర్ కొనియాడారు. ప్రపంచంలో అత్యధిక కార్నియా అంధత్వ భారం భారతదేశ లోనే ఉన్నదనీ, కార్నియా అంధత్వ నిర్మూలనకు కార్నియా మార్పిడి ఒక్కటే సరియైన చికిత్స. డా. రావు తన ప్రసంగం లో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ నందు కార్నియా విభాగం ను ఎంత సమర్ధవంతంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నది వివరించారు. తమ హైదరాబా ప్రాంగణం లో అత్యధిక సంఖ్యలో కార్నియా మార్పిడులు సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

సాఫ్ట్ బాల్ క్రీడాకారులు దేశఖ్యాతిని ఇనుమడింప జేయాలి

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: ఏపీ సాఫ్ట్ బాల్ క్రీడాకారులు అంతర్జాతీయ వేదికలపై సత్తా చూపి దేశఖ్యాతిని ఇనుమడింప జేయాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఆకాంక్షిం చారు. అంతర్జాతీయ పోటీలలో వివిధ కేటగిరీలలో ప్రతిభ చూపిన సాఫ్ట్‌బాల్ క్రీడాకారులకు విజయవాడలో సన్మాన కార్యక్రమం నిర్వ హించారు. ముఖ్య అతిథులుగా వీసీ అండ్ ఎండీ హర్షవర్ధన్, సాఫ్ట్ బాల్ ఏపీ సీఈఓ సి.వెంకటేసులు హాజరయ్యారు. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సాఫ్ట్బాల్ క్రీడ దినదినాభివృద్ధి చెందుతోందని, పలు టోర్నమెంట్లలో జాతీయస్థాయిలో అనేక పతకాలు సాధించడం హర్షణీయమన్నారు. సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఉత్తమ ప్రతిభ చాటిన క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులు సైతం అందిస్తోందన్నారు. జపాన్ దేశంలోని కోచిలో జరిగిన ఏషియన్ చాంపియన్షిప్ మెన్ పోటీలలో పాల్గొన్న గుంటూరుకు చెందిన షేక్ చిన్న మస్తాన్ బాబా, రాంబాబు, శబరినాథ్, అనంతపురం జిల్లా శివకుమార్, సౌత్ కొరియాలోని తక్కాయ్ లో జరిగిన ఏషియన్ చాంపియన్షిప్ ఉమెన్ పోటీలలో పాల్గొన్న కృష్ణా జిల్లా శాన్విత, జపాన్ లోని అండర్- 18 ఏషియన్ చాంపియన్షిప్ బాయ్స్ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు కర్నూలు గౌతమ్ రాజు, అనంతపురం లక్ష్మీకల్యాణ్, తైవాన్ దేశంలోని అండర్-15 ఏషియన్ ఛాంపియన్షిప్ గర్ల్స్ పోటీలలో పాల్గొన్న కొండూరు స్మైలీ, ముక్తాపురం కీర్తనలకు శాప్ ఆధ్వర్యంలో శాలువా, క్రీడా దుస్తులు, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో రాణించి గొప్ప క్రీడాకారులు కావాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సాఫ్ట్బాల్ అసోసియేషన్ ప్రతినిధులు సాంబశివరావు, సుబ్బారావు, బద్రి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

నిజనిర్ధారణకు వెళ్లిన నాయకులపై తప్పుడు కేసులు సిగ్గుచేటు : మహిళా సమాఖ్య

విశాలాంధ్ర-విజయవాడ : దాదాపుగా నెల రోజుల పైగా మణిపూర్ రాష్ట్రంలో సాగుతూ ఉన్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో ప్రజాస్వామ్య బద్ధంగా నిజ నిర్ధారణ కోసం వెళ్ళిన భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) జాతీయ ప్రధాన కార్యదర్శి అనీ రాజా, స్వతంత్ర న్యాయవాది దీక్షా ద్వివేది మహిళా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు నిషా సిద్దూ ల పై తప్పుడు కేసులు నమోదు చేయడం రాజ్యాంగ లక్ష్యానికి విరుద్ధం అని, తక్షణమే ఉపసంహరించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మత్స దుర్గాభవాని బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పారదర్శకత జవాబుదారీతనం నుండి బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. గత నెల రోజుల్లో మణిపూర్ రాష్ట్రంలో మత కల్లోలాలు జరిగి వందలాది మంది మరణించగా కోట్లాది ఆస్తి నష్టం జరుగుతున్నా మోదీ ప్రభుత్వం, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మౌనంగా ఉన్నారని విమర్శించారు. అసమ్మతి గళాన్ని అణచివేయడం, చర్చలు జరపగపోవడం , భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డకోవడం ద్వారా ఆ రాష్ట్ర ప్రభుత్వం ఫ్యాసిస్టు ధోరణి అవలంబిస్తుందని ఆమె అవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ సమస్య పరిష్కరించాలని , మహిళలపై అక్రమ కేసులు రద్దు చేయాలని దుర్గాభవాని డిమాండ్ చేశారు.

విద్యార్థులే దేశ ప్రగతికి పునాదులు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): నేటి విద్యార్థులే రేపటి దేశ అభివృద్ధికి పునాదులని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు ఐఏఎస్ అన్నారు. హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో సింగినగర్ ఇందిరా నాయక్ నగర్ వద్ద 1600 మంది స్కూల్ విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు, పెన్నులు, పండ్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు ఐఏఎస్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ ఐఏఎస్, నగర డిప్యూటీ మేయర్ అవుతూ శైలజా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ రావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పచ్చదనంగా ఉంది అంటే రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ రామచంద్ర రావు కృషి వాళ్ళనే అన్నారు. శైలజరెడ్డి మాట్లాడుతూ హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం సంతోషమన్నారు. సొసైటీ సెక్రెటరీ మామిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారుల సూచించిన బాటలో పయనిస్తామని, రాబోయే రోజుల్లో ఈ సొసైటీ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. భవిష్యత్తులో కొంతమంది నైనా జిల్లా స్థాయి అధికారులుగా ఈ సొసైటీ ద్వారా చూడాలని ఆకాంక్షించారు. రామచంద్రరావు మాట్లాడుతూ నిరంతరం సేవా కార్యక్రమాలు నేను ఉన్నంతకాలం పేద పిల్లల కోసం కృషి చేస్తానని, విద్యార్థుల ఆనందమే నా ఆనందమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకేటిపి,ఎంకే బేగ్,జేఎస్ఆర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, బసిరెడ్డి, చారి, శివ, తదితరులు పాల్గొన్నారు.

జూన్‌లో టిక్కెట్ చెకింగ్‌తో రూ.6.41 కోట్లు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ డివిజన్‌లో చరిత్రలో గత జూన్ నెలలో అత్యధిక టిక్కెట్ చెకింగ్ ద్వారా రూ.6.417 కోట్లు అదాయం అర్జించింది ఇది గత జనవరిలో రూ.5.67 కోట్లు సాధిచగా దానిని అదగమించటం డివిజన్ చరిత్రలో మొదటిసారి. గత నెలలో టిక్కెట్ లేకుండా ప్రయాణించినందుకు 35,880 కేసులు నమోదు కాగా వారి నుండి టిక్కెట్ చెకింగ్ సిబ్బంది ద్వారా రూ.3.25 కోట్ల జరిమానా రూపంలో విధించారు. విజయవాడ డివిజన్ వ్యాప్తంగా 47,778 అక్రమ ప్రయాణ కేసులు నమోదు చేసి రూ.2.5 కోట్ల జరిమానాను ప్రయాణికుల నుంచి వసూలు చేశారు. బుక్ చేయని లగేజీతో ప్రయాణించే 521 ప్రయాణీకుల కేసులకు కూడా జరిమానా విధించారు. వేసవి అనంతరం తిరిగి వచ్చే ట్రాఫిక్ రద్దీ కారణంగా అనేక ప్రత్యేక రైళ్లను నడిపింది. కమర్షియల్ బ్రాంచ్ టికెట్ రహిత ప్రయాణాన్ని అరికట్టడానికి టిక్కెట్ చెకింగ్ డ్రైవ్‌లు,ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వావిలపల్లి రాంబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ టిక్కెట్ చెకింగ్ సిబ్బంది తమ విధినిర్వహణలో అత్యుత్తమ పనితీరును అభినందించారు.

షెడ్ నర్సరీల తనిఖీ

విశాలాంధ్ర-గంపలగూడెం: వ్యవసాయ అధికారులు ఉద్యాన శాఖ అధికారుల ఆధ్వర్యంలో మండలంలోని ఊటుకూరు, కొనిజర్ల, దుందిరాలపాడు గ్రామాలలో నిర్మించిన షడ్ నర్సరీలను బుధవారం తనిఖీ చేశారు. నారు అమ్మిన రైతులకు నర్సరీ యజమానులు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, అలాగే రైతులు కూడా నర్సరీ యజమానుల దగ్గర నుండి కొనుగోలు బిల్లులు తీసుకోవాలని , సీ డ్ లైసెన్స్ లేకుండా రైతులకు నర్సరీ యజమానులు మిర్చి నారు అమితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. నర్సరీ యజమానులు కలెక్టర్ ఆదేశానుసారం సీడ్ లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి సాయి శ్రీ, ఉద్యానవన శాఖ అధికారి సోహెల్ అహ్మద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

31 వరకు ఐటీఐలో ప్రవేశాలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలో అడ్మీషన్లు పొందేందుకు ఈనెల 31వ తేదీ అఆఖరు తేదీ అని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ కనకారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి రెండవ డివితలో అడ్మీషన్లు పొందేందుకు ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో మిగిలిన సీట్లు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఐటీఐలో చేరేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ ఏడు నుంచి కొత్తగా ప్రవేశపెట్టిన నూతన విధానం ప్రకారం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అప్లికేషన్‌లో ఏఐటీఐకి అయితే పెట్టుకున్నారో ఆకళాశాలకు వెళ్ళి ఆగస్టు 1వ తేదీ సాయంత్రం 5గంటల లోపు స్వయంగా హాజరై తమ ఒరిజినల్ సర్టిఫికెట్లును పోర్టల్‌లో వెరిఫికేషన్ నమిత్తం కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా వెబ్‌సైట్‌లతో దృవీకరించుకోవాలని తెలిపారు. అన్ని ఒరిజినల్ సర్టిఫెకెట్లు జిరాక్స్ కాఫీలను ఒకజత ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసని తరువాత వచ్చిన దరఖాస్తులను తీసుకురావాలని తెలిపారు. ఈ విదంగా చేయని దరఖాస్తులు తిరస్కరించటం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఐటీఐలో కైన్సిలింగ్ ఆగస్టు 3,4 తేదీల్లో, ప్రైవేటు ఐటీఐల్లో కౌన్సిలింగ్ వచ్చేనెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జరుగుతుందని వివరించారు. సందేహాల పరిష్కారానికి ఫోన్ నెంబర్స్ 9490639639, 7780429468లో సంప్రదించాలని వివరించారు.

పవన్‌పై మండిపడ్డ వలంటీర్లు

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : వలంటీర్లపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యాలకు నిరసనగా వలంటీర్ల ఆధ్వర్యంలో రెడ్డిగూడెం ప్రదాన కూడలి నందు బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక సచివాలయం నుంచి రెడ్డిగూడెం ప్రదాన కూడలి వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ తన వ్యాఖ్యాలను ఉప సంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ డౌన్, డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ పాల్, రెడ్డిగూడెం ఎస్సై శ్రీనులకు వినతి పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో మండలంలోని వలంటీర్లు పాల్గొన్నారు.

మణిపాల్‌లో పెట్ సిటీ స్కానర్

విశాలాంధ్ర- విజయవాడ ఎడ్యుకేషన్ : విజయవాడలోని ప్రముఖ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రొవైడర్, మణిపాల్ హాస్పిటల్స్, క్యాన్సర్, మెదడు రుగ్మతలు, గుండె జబ్బులను ముందస్తుగా గుర్తించేందుకు మరియు డిజిటల్ 3డి మామోగ్రఫీ కొరకు అత్యాధునిక ఇమేజింగ్ సిస్టమ్‌తో కూడిన పాజిట్రాన్ ఎమిషన్ టోమోగ్రఫీ (పి ఈ టి) సీ టీ స్కాన్ సెంటర్ సేవలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. టి. కృష్ణబాబు (ఐఏఎస్) ముఖ్యఅతిథిగా హాజరై పెట్ సిటీ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం. టి. కృష్ణబాబు (ఐఏఎస్) మాట్లాడుతూ, "భయంకరమైన వ్యాధులకు సంబంధించిన ముందస్తు లక్షణాలను గుర్తించడం కోసం అత్యాధునిక ఇమేజింగ్ సిస్టమ్‌ను ప్రారంభించడంతో విజయ వాడలోని మణిపాల్ హాస్పిటల్స్ పరిసర ప్రాంతాల్లోని రోగులకు అత్యుత్తమ నాణ్యమైన వైద్యం, చికిత్సను అందించడానికి వారిని చేరుకోవడంలో ఒక అడుగు ముందుకు వేసిందన్నారు. నగరం చుట్టుపక్కల జిల్లాల ప్రజలు ఈ సౌకర్యాన్ని ఉపయోగించు కోవాలని మరియు నిపుణులైన మణిపాల్ హాస్పిటల్స్ డాక్టర్ల సేవలను పొందాలని నేను కోరుతున్నాను"అని తెలిపారు. విజయవాడలోని మణిపాల్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైద్యనిపుణులు పిఇటి-సిటి స్కాన్‌లు కణితి యొక్క ఖచ్చితమైన పరిమాణం మరియు స్థానాన్ని చూపుతాయని, ఇది రోగికి అత్యంత ప్రభావవంతమైన చికిత్సా మార్గాన్ని సూచించడానికి వీలు కల్పిస్తుందని చెబుతున్నారు. ఈ మెషిన్ వ్యాధి గురించి వైద్యులకు మంచి అవగాహనను అందించడంలో సహాయపడుతుందనీ, ఇది వ్యక్తిగతీకరించిన చికిత్సా వ్యూహాలను అనుమతించడమేగాక, విజయవంతమైన ఫలితాల అవకాశాలను అనుకూలపరుస్తుందన్నారు. విజయవాడలోని మణిపాల్ హాస్పిటల్స్, అన్ని రకాల అత్యవసర పరిస్థితుల కోసం 24/7 శిక్షణ పొందిన పారామెడిక్స్‌తో పాటు, నిపుణులైన వైద్య నిర్వహణ మరియు అత్యవసర సంరక్షణకు ప్రసిద్ధి చెందిన వివిధ స్పెషలిస్ట్‌ల నుండి నిపుణులు మరియు వైద్యులతో కూడిన పూర్తి స్థాయి, పూర్తి-సన్నద్ధమైన ఆసుపత్రి. విజయవాడ ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నామని డాక్టర్ కంటిపూడి తెలిపారు. ఈ కార్యక్రమంలో మణిపాల్ హాస్పిటల్స్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి, కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ జి. క్రిష్ణారెడ్డి, మణిపాల్ ట్రూటెస్ట్ ఆపరేషన్స్ ప్రెసిడెంట్ నీరజ్ అరోరా, సీనియర్ రేడియాలజిస్ట్ డాక్టర్ సతీష్ బాబు ఎం, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డ్ జిల్లా అధ్యక్షుడిగా షేక్ గౌస్ మొహిద్దీన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వక్ఫ్‌బోర్డ్ ఆస్తుల సంరక్షణే ధ్యేయంగా పని చేస్తామని జిల్లా వక్ఫ్‌బోర్డ్ అధ్యక్షులు షేక్.గౌస్ మొహిద్దీన్ అన్నారు. జిల్లా బోర్డు తొలి సమావేశం వన్‌టౌన్‌లోని ఇందాద్ ఘర్ కాంప్లెక్స్ లోని జిల్లా కార్యాలయంలో గౌస్ మొహిద్దీన్ అధ్యక్షతన బుధవారం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్యాక్రాంతమైన వక్ఫ ఆస్తులను స్వాధీనం చేసుకుని, వాటిని సంరక్షించే అంశంపై చర్చించమని, త్వరలో జిల్లాలోని కొండపల్లి,నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు తదితర ప్రాంతాలలో వక్ఫ ఆస్తులను పరిశీలించి,అన్యాక్రాంతమైన వాటిని సంరక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వక్ఫ ఆస్తులను సంరక్షిస్తూ,పేద ముస్లింలకు ఉపయోగపడే విధంగా జిల్లా వక్ఫ బోర్డు పనిచేస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వక్ఫ బోర్డు ఉపాధ్యక్షులు షేక్ సుభాని,జాయింట్ సెక్రటరీ అబ్దుల్ నజీర్,డైరెక్టర్లు గౌస్ పాషా,షేక్ షకీల్,షేక్ గౌస్ బాషా,షేక్ ఖాదర్, షేక్ యూనిస్,ఎండి మోయిన్,ఎండి అబిద్,ఎండి అఫ్రోజ్,అన్సారీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : మండలంలోని ముచ్చనపల్లి గ్రామ పరిధిలోని పయనీర్ కంపెనీ మొక్కజొన్న పీ3396 రకం విత్తనాలపై రైతుల పిర్యాదుపై వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తతల బృందం, వ్యవసాయాధికారులు బుధవారం ఫిర్యాదు చేసిన రైతుల పొలాను తనీకి చేశారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన విధానం, వేసిన ఎరువులు, పురుగుమందులను వివరించారు. గింజలు లేకుండా కండేలు రావటానికి గల కారణాలపై అధ్యయనం చేశారు. త్వరలో రిపోర్ట్‌ను జిల్లా వ్యవసాయాధికారులకు పంపనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త ఎం. డా. జి నగేష్, సినియర్ శాస్త్రవేత్త డా. ఐ సుదీర్‌బాబు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

రేపటి నుండి నగరంలో నెరెడ్కో ప్రాపర్టీ షో

విశాలాంధ్ర-విజయవాడ : జాతీయ స్థిరాస్తి అభివృద్ధి మండలి (నేషనల్ రియల్ ఎస్టేట్ డవలప్ మెంట్ కౌన్సిల్ - నారేడ్కో) నేతృత్వంలో జులై 14 నుండి 16 వరకు మూడు రోజుల పాటు నగరంలోని ఎ ప్లస్ కన్వెన్షన్ సెంటర్ లో ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నట్లు సంస్థ సెంట్రల్ జోన్ అధ్యక్షుడు కె. ముక్తేశ్వరరావు తెలిపారు. బుధవారం నగరంలోని మధు మాలక్ష్మి ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నారెడ్కో ప్రతినిధులు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ముక్తేశ్వరరావు మాట్లాడుతూ ఇతర ప్రాపర్టీ షోలకు భిన్నంగా వినియోగదారుల అలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా దీనికి రూపకల్పన చేశామన్నారు. మధ్యతరగతి ప్రజల మొదలు ఉన్నత వర్గాల వరకు అందరికీ అందుబాటు నిర్మాణాల సమాచారం ఇక్కడ లభిస్తుందన్నారు. కార్యక్రమానికి టైటిల్ స్పాన్సరర్ గా వ్యవహరిస్తున్న ఎస్ఎల్‌వీ బిల్డర్స్, డెవలపర్స్ డైరెక్టర్ చైతన్య కుమార్ మాట్లాడుతూ కరోనా తరువాత విజయవాడ వేదికగా నిర్మాణ రంగంలో ఏర్పాటు కానున్న అతి పెద్ద ప్రాపర్టీ షో ఇదే కానుందన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్లానింగ్ కమీషన్ ఛైర్మన్ మల్లాది విష్ణు వర్ధన్, పెనమలూరు, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యేలు పార్థసారధి, వెల్లంపల్లి శ్రీనివాస్, విజయవాడ మేయర్ భాగ్యలక్ష్మి తదితరులు హాజరుకానున్నారు. కార్యక్రమంలో భాగంగా నారెడ్కో ప్రతినిధులు ప్రాపర్టీ షో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వాసిరెడ్డి వంశీ, సుధీర్, నాదెండ్ల విజయకుమార్, పొట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,బెంజిసర్కిల్ బ్రాంచి, విజయవాడ వారి సంతాయిషీ పొంది ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా..

ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని, చేబ్రోలు లేటు రాధాకృష్ణమూర్తి గారి కుమారుడు చేబ్రోలు ప్రదీప్ కుమార్ గారికి వారి తల్లి గారైన చేబ్రోలు కృష్ణ కుమారి గారు ది.30-10-2017వ తేదిన దస్తావేజు నెం: 5884/2017 గా గుణదల సబ్ రిజిస్ట్రారు కార్యాలయం నందు ఈదిగువ షెడ్యూలు ఆస్తిని ధఖలు పరచి రిజిష్టరు చేయించి స్వాధీనపరచినారు. సదరు ఆస్తికి సంబంధించిన లింకు దస్తావేజు నెం: 4407/1981 వారి వద్ద గైరవల్లీ అయిందని, అందుకు సంబంధించి పోలీసు వారి నుండి నాన్ ట్రేసిడ్ సర్టిఫికేట్ కూడా పొందియునారని తెలియజేస్తూ, సదరు చేబ్రోలు ప్రదీప్ కుమార్ గారు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని అభివృద్ధిపరచుటకు Super strenth construction వారితో డెవలప్ మెంట్ అగ్రిమెంట్ కమ్ ఇర్రివోకబుల్ రిజిస్టరు చేయించినారు. ఇప్పుడు వారు తమ తమ ప్లాట్లును అమ్మదలచి విక్రయ ఎగ్రిమెంట్ తీసుకొంటున్నారు.సదరు విక్రయ ఎగ్రిమెంట్ వాల్లెవరైన నా క్లయింటును ఆశ్రయించి ఋణము పొందదలచిన ఎడల నా క్లయింటు లోను ఇవ్వదానికి ఎవరికైనను అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని కోర్టు తగాయిదాలు ఉన్నయెడల 3 రోజుల లోపల రిజిష్టరు పోస్టు తిరుగు రశీదు ద్వారా తెలుపగలరు. అట్టి అభ్యంతరయులు రాని ఎడల సదరు ఆస్తి నిర్వివాదము అని భావించి నా క్లయింటు లోను మంజూరు చేసెదరు. అ తదుపరి వచ్చు క్లయిములు నా క్లయింటును బైండు చేయజాలవు

షెడ్యూలు స్థిరాస్తి

షెడ్యూలు:- కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా , విజయవాడ తూర్పు (గుణదల) జిల్లా రిజిష్ట్రారు వారి ఇలాకా, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ నగరం, గుణదల కామినేని నగర్‌లోని ఆస్తికి గుణదల ఆర్.యస్ నెం:374/2.సబ్ డివిజన్ కాబడిన రీత్యా గుణదల ఆర్ యస్ నెం:374/2ఎ, పాత ఎల్.పి నెం: 307/80 దర్యిలా రివైజ్డ్ ఎల్ .పి నెం:140/81 ప్లాట్ నెం: 4రు. అసెస్మెంట్ నెం: 38545/17ఎ/ఏ.ఎల్.టి రు నివేశన స్థలమునకు హద్దులు: తూర్పు :-చేబ్రోలు గంగా భవానీ గారి ప్లాట్ నెం: 7రు. దాఖలాఆస్తి అ.48.0లు, రోడ్డు, దక్షిణం: కాంద్రు పెదబాబు గారి ప్లాట్ నెం:5రు దాఖలా ఆస్తి అ.69-0లు పడమర: మాస్టరు ప్లాన్ ప్రకారం 40 అడుగుల గల రోడ్డు, అ.18-0లు ఉత్తరం: ముప్పవరపు కృష్ణదాసు గారి ప్లాట్ నెం: 3రు దాఖలా ఆస్తి, అ.69,0లు, యీ నాలుగు హద్దుల మధ్య 368-0లు చ.గ. లేక 307-69చ్లు చ.మీలు గల నివేశన స్థలము నకు యావత్ ఈజ్ మెంట్ హక్కులతో సహా.

Vijayawda, Dt.12/07/2023.

ఇట్లు:-హూరున్నాసా బేగం
న్యాయవాది, బ్యాంకు కాలనీ, గంగూరు, విజయవాడ. ఫోన్ :9848471048

మహారాజశ్రీ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి : విజయవాడ
ఐ.ఎ.నెం:580/2022 ఇన్
ఓ.యస్ నెం:893/2016

బిట్వీన్ :
సోమ సీత - పిటిషనర్/వాది
మరియు
యెలిసిల బొడెమ్మ అండ్ అదర్స్ - రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

ఆర్3 : యెలిసిల సతీష్ తండ్రి (లేటు) సాంబయ్య ఆర్/ఓ డోర్ నెం : 9-54-1, రాయ్ నగర్, గన్నవరం, కృష్ణాజిల్లా.
ఆర్4 : యెలిసిల జోతీష్ తండ్రి (లేటు) సాంబయ్య ఆర్/ఓ డోర్ నెం : 9-54-1, రాయ్‌నగర్, గన్నవరం, కృష్ణాజిల్లా.
ఆర్6 : చెరుకూరి రమణ భర్త జార్జ్ ఆర్/ఓ డోర్ నెం:32-34-35, సోమయ్యస్ట్రీట్ నీయర్ ఎస్.ఆర్.ఆర్ కాలేజీ, మాచవరము, విజయవాడ.
ఆర్7 : మెట్టపిల్ల సుబ్బులు భర్త యేసు ఆర్/ఓ డోర్ నెం:20-4/2-57 న్యూఆర్.ఆర్.పేట, విజయవాడ.
ఆర్8 : కోడిగుడ్ల కిరణ్ తండ్రి దుర్గారావు ఆర్/ఓ డోర్‌నెం:20-4/2-57 న్యూఆర్.ఆర్.పేట, విజయవాడ.
ఆర్9 : కోడిగుడ్ల శంకర్ తండ్రి దుర్గారావు ఆర్/ఓ డోర్‌నెం:20-4/2-57న్యూఆర్.ఆర్.పేట, విజయవాడ.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం : 580/22లో రెస్పాండెంట్స్‌కు నోటీసు జారీ చేయు నిమిత్తం శ్రీ కోర్టువారు ప్రత్యామ్నాయ సర్వీసుగా పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఆర్డరు వేసియున్నారు. కావున రెస్పాండెంట్స్ పై నెంబరు దావాలోని పిటిషన్ నందు ది.28-07-2023 ఉదయం 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగానీ, మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరై అభ్యంతరములు తెలియజేయగలరు లేని యెడల శ్రీకోర్టువారు పరోక్షమున తీర్మానించెదరు.
వాయిదా తేది : 28-07-2023
(శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము)

పి.శ్రీనివాస్, అడ్వకేట్
గవర్నర్‌పేట, విజయవాడ
సెల్ : 9849770625

CHANGE OF NAME

I, **ALLAMSETTY ASHOK KUMAR** (Old name), **S/o. ALLAMSETTI VENKATA RAMANA**, resident of D.NO:9-90/1, PSR Colony, Beside Water Tank, Ramavarappadu Vijayawada (Rural), NTR DISTRICT. AP.
I changed My name to **ALLAMSETTI ASHOK KUMAR** (New Name). Henceforth, I will be known as **ALLAMSETTI ASHOK KUMAR**

CHANGE OF NAME

I, **Bodigadla Suvartha W/o. Bodigadla Peddi raju,** D.No. 2-142B, Near Ambedkar Statue, VTC. Puttagunta Village, Nandiwada Mandal, Krishna District - 521106, Andhra Pradesh, India. Changing My name was mistakenly mentioned on my **passport bearing No : K9441451** as **Badigedda Suvartha** my correct name is **Bodigadla Suvartha** as per all identification Documents. Hereafter my name known as **Bodigadla Suvartha**

ప్రకటన
మహారాజశ్రీ ఐదవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయవాడ
ఓ.ఎస్. నెం. 977/2020

బిట్వీన్:
కొండె దుర్గా భవాని - వాది
మరియు
బొరిశెట్టి సత్యనారాయణ - ప్రతివాది

ప్రతివాది అడ్రస్సు: బొరిశెట్టి సత్యనారాయణ తండ్రి: లేటు అప్పన్న డోరు నెం.6-13/6-4ఎ, వించిపేట విజయవాడ-520001

పై నెంబరు దావాలో ప్రతివాది హాజరు నిమిత్తం ది.20.07.2023న వాయిదా వున్నది. మీకు ఏమైనా ఆక్షేపణలు అభ్యంతరాలు వున్నయెడల ఆరోజు ఉదయం 10.30నిలకు పై తెలిపిన కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, మీ లాయరు గారి ద్వారా గానీ హాజరు అయి మీ అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపరచవలెను. లేనియెడల ఈ దావాను మీ పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేదీ: 20.07.2023
(బై కోర్టు ఆర్డరు)

చొక్కర దుర్గా ప్రసాదరావు, న్యాయవాది
డోరు నెం.6-10-19
పిళ్లా కనకయ్య వీధి, కొత్తపేట
విజయవాడ-520 001
విజయవాడ 11.07.2023 సెల్ నెం: 9347369307

ప్రకటన
మహారాజశ్రీ ఐదవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయవాడ
ఓ.ఎస్. నెం. 982/2020

బిట్వీన్:
కొండె కిరణ్ కుమార్ - వాది
మరియు
తాడిశెట్టి వెంకట రాజ్ కుమార్ - ప్రతివాది

ప్రతివాది అడ్రస్సు: తాడిశెట్టి వెంకట రాజ్ కుమార్ తండ్రి: నరశింహారావు డోరు నెం. 1-4-23, ఆర్.టి.సి. వర్కుషాపు రోడ్డు భవానీపురం, విజయవాడ-520012

పై నెంబరు దావాలో ప్రతివాది హాజరు నిమిత్తం ది.20.07.2023న వాయిదా వున్నది. మీకు ఏమైనా ఆక్షేపణలు అభ్యంతరాలు వున్నయెడల ఆరోజు ఉదయం 10.30ని.లకు పై తెలిపిన కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, మీ లాయరు గారి ద్వారా గానీ, హాజరు అయి మీ అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపరచవలెను. లేనియెడల ఈ దావాను మీ పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేదీ: 20.07.2023
(బై కోర్టు ఆర్డరు)

చొక్కర దుర్గా ప్రసాదరావు, న్యాయవాది
డోరు నెం.6-10-19
పిళ్లా కనకయ్య వీధి, కొత్తపేట,
విజయవాడ-520 001
విజయవాడ 11.07.2023 సెల్ నెం: 9347369307

వీసా మోసాలపై అప్రమత్తం

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట): విదేశాలకు వెళ్లే ప్రజలు మోసాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ అంతర్జాతీయ న్యాయవాది కావేటి శ్రీనివాసరావు సూచించారు. అమెరికాతో పాటు విదేశాల్లో ఉద్యోగాల పేరుతో బ్రోకర్లు తప్పుడు వెబ్సైట్లను సృష్టించి ప్రజలను మోసం చేస్తున్నారని, అలాంటి వాటి పట్ల ప్రజల్లో అవగాహన పెరగాలని కోరారు. ఇమిగ్రేషన్ లో ఇబ్బందులు పడకుండా తాము న్యాయ వాదులకు అవగాహన కలిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం విజయవాడలో అవగాహనా సదస్సు అనంతరం విశాఖపట్నంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. వివిధ దేశాల ఇమ్మిగ్రేషన్ చట్టాలపై అవగాహన కల్పించడం, న్యాయవాద వృత్తిలో ఇమ్మిగ్రేషన్ విభాగంలో ఉపాధి అవకాశాల అవగాహన కోసం మంగళవారం బెజవాడ బార్ అసోసియేషన్, కావేటి లా ఫర్మ్ సంయుక్త ఆధ్వర్యంలో బకింగ్ హామ్ పేట బెజవాడ బార్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో సెమినార్ నిర్వహించారు కావేటి లా ఫర్మ్ అధినేత, ప్రముఖ అంతర్జాతీయ న్యాయవాది కావేటి శ్రీనివాసరావు, బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేబి సుందర్, ప్రధాన కార్యదర్శి జె. శ్రీధర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ దేశాల ఇమ్మిగ్రేషన్ చట్టాల తో పాటు ప్రవాస భారతీయుల న్యాయ వివాదాలు, అంతర్జాతీయ న్యాయవాద వృత్తిలో స్థిరపడాలని యోచిస్తున్న యువ న్యాయవాదులకు అవగాహన కల్పించారు. ఇంటర్నేషనల్ లా ఫర్మ్ లో ఇంటర్న్ షిప్ అవకాశాలు, విదేశాల్లో స్థిరపడే యోచనలో ఉన్న ఔత్సాహికులకు సరైన మార్గదర్శనం చేసే ఉద్దేశంతో ఈ సెమినార్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని న్యాయవాదులు, ఇమ్మిగ్రేషన్ న్యాయవాద వృత్తిలో స్థిరపడాలని యోచిస్తున్న యువ న్యాయవాదులు, విద్య, ఉద్యోగ అవకాశాల ద్వారా విదేశాల్లో స్థిరపడాలని యోచిస్తున్న విద్యార్థులు వారి తల్లితండ్రులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని వివిధ దేశాల ఇమ్మిగ్రేషన్ చట్టాలు, అవకాశాలపై అవగాహన పెంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని శ్రీనివాసరావు తెలిపారు.

సోనీ నుంచి డబ్ల్యుఎఫ్-సి700ఎన్ వైర్‌లెస్ నాయిస్ క్యాన్సిలింగ్ ఇయర్‌బడ్‌లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆడియో టెక్నాలజీలో తమ సరికొత్త ఆవిష్కరణ అయిన డబ్ల్యుఎఫ్-సి700ఎన్ నిజమైన వైర్‌లెస్ ఇయర్‌బడ్స్‌ను విడుదల చేస్తున్నట్లు డబ్ల్యుఎఫ్-సి700ఎన్ ప్రకటించింది. సోనీ ఆడియో లైనప్‌కి ఈ విశేషమైన జోడింపుతో, సంగీత ప్రియులు ఇప్పుడు అసమానమైన స్వేచ్ఛ, అసాధారణమైన సౌలభ్యం, మునుపెన్నడూ లేని విధంగా అత్యుత్తమ ధ్వని నాణ్యతను అనుభవించగలరు. డబ్ల్యుఎఫ్-సి700ఎన్ వైర్‌లెస్ నాయిస్ క్యాన్సిలింగ్ ఇయర్‌బడ్‌లు భారతదేశంలోని సోనీ రిటైల్ స్టోర్‌లలో, సోనీ పోర్టల్, ప్రధాన ఎలక్ట్రానిక్ స్టోర్‌లు, ఇతర ఇ-కామర్స్ వెబ్‌సైట్‌లలో ఈనెల 20వ తేదీ నుండి అందుబాటులో ఉంటాయి. ఇవి నలుపు, తెలుపు, లావెండర్ గ్రీన్, సేజ్ రంగుల్లో రూ.8,990 ధరకు లభిస్తాయి.

అమేజాన్ ఇండియా 2023 ప్రైమ్ డే డీల్స్‌తో ఆనందం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రైమ్ డే 2023తో ఆనందాన్ని కనుగొనడంలో ప్రైమ్ సభ్యులకు సహాయపడటానికి సంవత్సరంలో రెండు రోజుల సంబరం నిర్వహించడానికి అమేజాన్ ఇండియా సిద్ధంగా ఉంది. షాపింగ్ జూలై15వతేదీన ఉదయం 12:00 గంటలకు ఆరంభమై జూలై 16వతేదీ ఉదయం 11.59 వరకు కొనసాగుతుంది. అన్ని బ్లాక్ బస్టర్ వినోదాన్ని ఆనందించవచ్చు. అమేజాన్ తన ప్రైమ్ సభ్యులు వివిధ శ్రేణుల్లో గొప్ప డీల్స్, ఆదాలు ఆనందించడానికి వీలు కల్పించింది. సభ్యులు స్మార్ట్ ఫోన్స్, వినియోగదారు ఎలక్ట్రానిక్స్, టీవీలు, ఉపకరణాలు, అమేజాన్ డివైజ్ లు, ఫ్యాషన్, బ్యూటీ, హోమ్, కిచెన్, ఫర్నిచర్, నిత్యావసరాలు, ఇంకా ఎన్నో వాటిని అర్హత గల వస్తువులపై ఉచితంగా ఒక రోజులో డెలివరీ పొందవచ్చు.

హిమాలయ వెల్నెస్ కంపెనీ నుంచి సరికొత్త క్రీమ్ క్లెన్సింగ్ బేబీ బార్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని ప్రముఖ వెల్‌నెస్ బ్రాండ్‌లో ఒకటైన హిమాలయ వెల్‌నెస్ కంపెనీ, తమ బేబీ కేర్ రేంజ్ క్రీమ్ క్లెన్సింగ్ బేబీ బార్‌కి పీహెచ్ 5.5తో, కొబ్బరి పాల ప్రోటీన్, ఇతర సహజ పదార్థాల మిశ్రమం పోషకాలతో సుసంపన్నమైన కొత్త జోడింపుతో విడుదల చేశామని ప్రకటించింది. బేబీ బార్‌ను ప్రత్యేకంగా నవజాత శిశువులు, సున్నితమైన చర్మం కలిగిన శిశువుల కోసం 5.5 పీహెచ్ బ్యాలెన్స్‌తో రూపొందించగా, ఇది 100 శాతం సబ్బు రహితంగా ఉంటుంది. సహజమైన మాయిశ్చరైజర్‌ల సుగుణాలు శిశువు స్నానం చేసిన తర్వాత చర్మానికి పోషణ, రక్షణ, తేమను అందించడంలో సహాయపడుతుంది.

స్టూడియో జేతో టర్టిల్ వాక్స్ ఇండియా భాగస్వామ్యం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అవార్డు గెలుచుకున్న, చికాగో కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న కార్-కేర్ కంపెనీ టర్టిల్ వాక్స్, తమ రెండు కొత్త కో బ్రాండెడ్ కార్-కేర్ స్టూడియోలను ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ, గుంటూరులో ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ రెండు స్టూడియోలు స్టూడియో జే తో భాగస్వామ్యం చేసుకుని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ లో సంవత్సరాల తరబడి నైపుణ్యంతో కూడిన కారు సంరక్షణ, డిటైలింగ్ ను స్టూడియో జే తీసుకు వస్తుంది. ఈ స్టూడియో టర్టిల్ వాక్స్ యొక్క సిరామిక్, గ్రాఫేన్ శ్రేణి నుండి అనేక రకాల కేర్ ప్యాకేజీలను అందిస్తోంది. సాటి లేని ఫలితాలను అందించడానికి తాజా సాంకేతికతలను ఉపయోగిస్తుంది.

పసిపిల్లల ప్రాణాలతో చెలగాటం!

విశాలాంధ్ర-ఎ కొండూరు : వీధి నిర్వహణలో నిర్లక్ష్యానికి నిలువుట అద్దంలా ఉండే వైద్య ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యం మరోసారి బట్ట బయాలయింది వీరు పసిపిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పసిపిల్లలకు ఆరోగ్య శాఖ సిబ్బంది పోలియో ఇంజక్షన్లు చేస్తున్నారు ఇంజక్షన్లు చేసినా అనంతరం పిల్లలకు జ్వరం వస్తుందని జ్వరం వస్తే ఈ సిరప్ ను వాడాలని పిల్లల తల్లులకు ఇస్తున్న పారా సిట్ మాల్ సిరప్ పై మ్యానుఫ్యాక్చరింగ్ డేట్ కానీ ఎక్స్ పర్ డేట్ గాని బ్యాచ్ నెంబర్ కానీ పసిపిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు ఇలాంటి వివరాలు లేని మందులను పసిపిల్లలకు ఇవ్వడం పసిపిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడటం కాద అని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల మండలంలోని చీమలపాడు గ్రామంలో అంగన్వాడి కేంద్రం వద్ద పసిపిల్లలకు పోలియో ఇంజక్షన్లు చేయడం జరిగింది ఆ సందర్భంలో ఏఎన్ఎం పసిపిల్లలకు ఇచ్చిన సిరప్పులు పై ఎలాంటి వివరాలు లేకపోవడంతో అది చూసిన పిల్లల తల్లిదండ్రులు అవాక్కయ్యి ఏఎన్ఎం నిర్లక్ష్యాన్ని బహిరంగంగానే విమర్శిస్తున్నారు ఈ విషయమై ఏఎన్ఎం ను వివరణ కోరిన ఆ సిరప్ ను అలా ఉంచండి అంటూ పలువురు ఆరోపిస్తున్నారు ఏ కొండూరు పీహెచ్సీ పరిధిలో ఉన్న గ్రామాలలో కొందరు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ ప్రజలకు ప్రభుత్వం ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ద్వారా అందవలసిన మందులను సైతం సక్రమంగా అందించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి జిల్లా వైద్య అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏఎన్ఎంలపై తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రాంత ప్రజలు ముక్తకంఠంలో విజ్ఞప్తి చేస్తున్నారు

పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై వలంటీర్లు నిరసన

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్లోని వాలంటీర్లపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలకు జగ్గయ్యపేట పట్టణ వాలంటీర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని 14 సచివాలయాలకు సంబంధించిన వాలంటీర్లు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ చిత్రపటాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏలూరు వద్ద జరిగిన సభలో పవన్ కళ్యాణ్ వాలంటీర్స్ పై అభ్యంతరకరమైన,తీవ్రమైన వ్యాఖ్యలు చేశారని, అగౌరవపరిచిన పవన్ కళ్యాణ్ వెంటనే రాష్ట్రంలోని వాలంటీర్లు అందరికీ బేషరతుగా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా వాలంటీర్ల గురించి పవన్ కళ్యాణ్ ఆరోపణలు చేయడం తగదని అన్నారు. గత నాలుగేళ్లగా మేము మా వంతు మంచిగా ప్రజలకు సేవలు అందిస్తున్నామని, ఏ ఒక్క ఇంటిని నిర్లక్ష్యం చేయకుండా కుల,మత,ప్రాంత,పార్టీలకతీతంగా మేము సేవలు అందిస్తున్నామన్నారు.ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా మా వంతు పనిచేస్తున్నామన్నారు.అవ్వ,తాతలకు,ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు.ఇలాంటి సేవలందిస్తున్న మా పై పవన్ కళ్యాణ్ అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడం బాధాకరమని, మరలా ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే తగిన విధంగా బుద్ధి చెప్తామని ఘాటుగా విమర్శించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,హాఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్,పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ,యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్,మహిళా విభాగం అధ్యక్షురాలు మునిని రాజ్యలక్ష్మి,పెనుగంచిప్రోలు మండల సచివాలయాలు కన్వీనర్ కన్నమల శామ్యూల్, నాయకులు కాసర్ల బాలస్వామి, శ్రీనివాస్, తదితరులు ఈ నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

ప్లాస్టిక్ సంచులకు స్వస్తి పలకాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ సంచులను వీలైనంత వరకు తగ్గించి ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు పిలుపు నిచ్చారు. స్వచ్ భారత్, స్వచ్ పక్వాడాలో భాగంగా మంగళవారం హెచ్‌పీసీఎల్(హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్) ఆధ్వర్యంలో పాత ప్రభుత్వ ఆసుపత్రిలో గుడ్డ సంచులు పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరై రోగులకు క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ్ విజయవాడకు హెచ్‌పీసీఎల్ అందిస్తున్న సహకారానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ప్రజల జీవన శైలిలో మార్పులు తేచ్చేందుకు జిల్లాలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, బ్యానర్లు, సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేదాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాటన్ బ్యాగులు పంపిణీ చేయడం వల్ల ప్రజల్లో ఆలోచన కలుగుతుందని, నగరంలోని కాలువల వంతెన వద్ద ప్లాస్టిక్ రహిత అవగాహన బోర్డులను ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలు, వాటి నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఈ బోర్డుల్లో రాయడం జరిగిందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను వాడాలని ప్రజలందరూ పర్యావరణ అనుకూల అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. హెచ్‌పీసీఎల్ సంస్థను ఆదర్శంగా తీసుకుని జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం రైవస్, ఏలూరు కాలువల ఇరువైపుల ప్లాస్టిక్ బ్యాగులు, కవర్స్, బాటిల్స్ కాలువల్లో వేయరాదని ప్రజలకు తెలిపే విధంగా పర్యావరణ పరిరక్షణ అవగాహన బోర్డులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పీసీఎల్ సౌత్ సెంట్రల్ జోన్ జనల్ మేనేజర్ బెన్నీ థామస్, డీజీఎం రెబ్బా అబేంద్కర్, చీఫ్ మేనేజర్లు నక్కా విల్సన్, ఆదిత్య ఆనంద్, సీనియర్ మేనేజర్ బీవీ.విష్ణువర్ధన్‌రెడ్డి, జీజీహెచ్ సూపరిన్‌టెండెంట్ డాక్టర్ వెంకటేష్ పాల్గొన్నారు.

మహిళల అదృశ్యంపై నిజనిజాలు విచారించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మహిళలపై రైల్వే స్టేషన్లలో,ఆసుపత్రుల్లో అత్యాచారాలు జరిగితే స్పందించని మహిళా కమిషన్ మహిళల అదృశ్యం వెనుక వాలంటీర్‌ల పాత్ర ఉందని పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై స్పందించి నోటీసులు ఇవ్వడమేంటని ఆంధ్రప్రదేశ్ బహుజన ఆత్మగౌరవ సమితి రాష్ట్ర అధ్యక్షులు పోతుల బాలకోటయ్య ప్రశ్నించారు.మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళల అదృశ్యంపై స్పందించాల్సిన హోం మంత్రి ,రక్షణ చేపట్టాల్సిన డీజీపీలు ఏం చేస్తున్నారన్నారన్నారు.పవన్ కళ్యాణ్ చెప్పిన దానిలో నిజనిజాలు విచారించాల్సింది పోయి ఆయనపై విమర్శలు చేయడం ఎంతవరకు సబబు అన్నారు.రాష్ట్రం సుమారుగా 29,279 చిలుకు మహిళలు మాయమైపోతే ఎవరు స్పందించారా,హోమ్ మంత్రి స్పందించారా అన్నారు. వాలంటీర్ లు సమాధానం చెబుతారా అన్నారు. న్యూడ్ వీడియోలు చేస్తే రాజీనామాలు చేయరు,హత్యలు చేసినా రాజీనామాలు చెయ్యరు అన్నారు.ఇసుక ,మద్యం, అమ్ముకుంటు కనిపించిన భూమి పై గద్దల్లా వాలిపోతున్నారన్నారు. రాష్ట్రంలో వేల సంఖ్యలో వెనుకబడిన వర్గాలపై దాడులు జరుగుతున్నాయని సాంఘీక సంక్షేమ శాఖ ఇచ్చిన నివేదికపై ప్రభుత్వ స్పందన ఏంటి అని ప్రశ్నించారు.వ్యక్తిగత సమాచారంతో వాలంటీర్‌లకు ఎం పని అని నిలదీశారు.తక్షణమే డిజిపి ,హోం మంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకుని మహిళల అదృశ్యం వెనుక నిజానిజాలు నిగ్గు తేల్చాలన్నారు. హైదరాబాద్‌లో కూర్చుని కుహనా మేధావులు పవన్ కళ్యాణ్‌కు చెవిలో చెప్పారా అని ఎగతాళి చేస్తున్నారు.వారికి పిచ్చి పట్టి ,విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో మామిడి సత్యం,శీరంశెట్టి నాగేంద్రరావు, పాల్గొన్నారు

అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా గడప వద్దకే ప్రభుత్వ సేవల వినూత్న కార్యక్రమం జగనన్న సురక్షను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పీ.సంపత్ కుమార్ అన్నారు. మైలవరం మండలం మొరుసుమల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి జేసీ హాజరై కుల, ఆదాయ, ధృవీకరణ పత్రాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికి అందాలని అర్హత ఉన్నప్పటికి సరైన ధృవీకరణ పత్రాలు లేక పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం నెల రోజుల పాటు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి పత్రాలను అందిస్తున్నారన్నారు. వీటిలో 11 రకాల సెవలైన జనన, మరణ, కుల,ఆదాయ, కుటుంబ, వివాహ ధృవీకరణ పత్రాలు, మ్యూటేషన్లు, ఆధార్‌కు మొబైల్ అనుసంధానం, సీసీఆర్‌సీ కార్డు, కొత్త రేషన్ కార్డులు, కుటుంబ వివరాల్లో మార్పులు తదితర సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయన్నారు. అర్హులైన కౌలుదారులకు రుణ కార్డులు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వలెంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది నిర్వహించే ఇంటింటి సర్వేలో కుటుంబ సభ్యులు తమకు అవసరమైన సేవలను వారి దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహాశీల్దార్ శ్రీనివాస్, స్థానికులు పాల్గొన్నారు.

రీ సర్వే పనులు వేగవంతం చేయండి-జేసీ

మైలవరం మండలం ములకలపంట గ్రామంలో జరుగుతున్న రీసర్వే పనులను రెవెన్యూ, సర్వే అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ డా. పి సంపత్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ సర్వేలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను చేపట్టాలని, రీ సర్వే పనులు నిర్దేశించిన గడువులో పూర్తి కావాలన్నారు. జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా జరుగుతున్న రీ సర్వేతో ఎంతో కాలంగా పరిష్కారం కాకుండా ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

మణిపూర్‌లో శాంతి కోసం ప్రదర్శన

విశాలాంధ్ర - గుడివాడ : ప్రపంచమంత మణిపూర్‌లో జరుగుతున్న దమనఖండాను ఖడిస్తునప్పటికి మన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండ నిర్లక్షంగా వ్యవహరిచండం వల్ల మణిపూర్‌లో ఇప్పటికి 500 మంది ప్రాణలో కోల్పొయరని వారి అత్మకు శాంతి చేకురాలని వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ కృష్ణ జిలా ప్రధాన కార్యదర్శి కెజెవి విక్టర్‌పాల్ అధ్వర్యంలో కొవ్వోత్తులతో శాంతి కోసం ప్రదర్శన చేశారు. మంగళవారం స్థానిక ఫుల్‌గాస్పెల్ చర్చిలో వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ పట్టణ వైసీపీ అధ్యక్షుడు ఏలేటి విలియంజోషి, ఫుల్ గాస్పెల్ చర్చి బిషప్ అప్పికట్ల జాషువలతో కలసి వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విక్టర్‌పాల్ మాట్లాడుతూ మణిపూరులో కొంతమంది ట్రైబల్స్‌తో కుట్రలు పన్ని క్రైస్తవ చర్చిల్, క్రైస్తవుల పై దాడులు చేయడం భాదకరమన్నారు. ఇప్పటికే మణిపూర్‌లో సుమారు 500 మంది ప్రాణాలు కోల్పొయరన్నారు. కేంద్రప్రభుత్వం ఈ విషయాని పట్టించుకోకుండ నిమ్మకు నీరుఎత్తిన విధంగా ఉందని విమర్శించారు. మన రాష్ట్రంలో క్రైస్తవుల కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. మణిపూర్‌లో మృతి చెందిన వారి అత్మకు శాంతి కల్గలని కోవోత్తులతో ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ నాయకులు పాస్టర్లు జి.శ్యామ్‌బాబు, మాచర్ల రాజు, మైలవరపు ఆనంద్. కోడమల ఏలీజా, పి.ఆర్ దీక్షితులు, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడిని కుటుంబ సభ్యులకు అప్పగింత

విశాలాంధ్ర-గుడివాడ : గుర్తు తెలియని వృద్ధుడిని కుటుంబ సభ్యులు చెంతకి చేర్చిన జనసేన నాయకుడు డాక్టర్ మాచర్ల రామకృష్ణ(ఆర్‌కె)ను పలువురు అభినందించారు. మంగళవారం స్థానిక ఫ్లైవర్ బ్రిడ్జి మీద గుర్తు తెలియని వృద్ధుడు మార్గమధ్యంలో అటు ఇటు తిరగడంతో పట్టణంలోని పలువురు జనసేన అర్‌కె దృష్టికి తీసుకురావడంతో స్పందిచిన ఆర్‌కె వృద్ధుడికి ఆహారం అందజేసి వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకి అప్పగించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఆర్‌కె మాట్లాడుతూ దయచేసి తల్లిదండ్రులను ఒంటరిగా రోడ్లమీద పంపించడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నరన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె అయ్యప్ప, చరణ్ తేజ్, తదితరులు పాల్గొన్నారు,

రాష్ట్ర క్షేమం కోసం పవన్ కళ్యాణ్ సీఎం కావాలి

- గంగానమ్మ ముత్యాలమ్మ బోనాలజాతరలో జనసేన అధికార ప్రతినిధి గయాజుద్దీన్ ప్రార్థనలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రానున్న ఎన్నికల్లో జనసేన గెలిచి పవన్ కళ్యాణ్ సీఎం కావాలని గంగానమ్మ ముత్యాలమ్మ వారిని ప్రార్థించినట్లు జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి , ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాజుద్దీన్ (ఐజా) చెప్పారు . మంగళవారం చిట్టినగర్ లోని లంబాడీ పేటలో వేంచేసి ఉన్న గంగానమ్మ ముత్యాలమ్మ ఆలయ బోనాల జాతరలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బంజారాస్ కమిటీ సభ్యులు టి. మైనర్ బాబు,వారి బృందం ఆహ్వానం మేరకు ఈ బోనాల జాతరలో ఐజా పాల్గొనగా ఆయనకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా గయాజుద్దీన్ మాట్లాడుతూ ఎంతో భక్తి ప్రపత్తులతో నిర్వహించుకునే ఈ బోనాలు జాతరలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ముత్యాలమ్మ గంగానమ్మ వార్ల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులు ఆలమూరి సాంబశివరావు, టీ. మహేంద్ర బాబు, దుర్గారావు, కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రార్థించే పెదవుల కన్నా..సాయం చేసే చేతులు మిన్న

- ఎస్ఎస్‌సీ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి గ్రస్తులకు నిత్యవసర సరుకులు,
- స్కూల్ కిట్స్ పంపిణీ - ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్ రాజు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సమాజంలో ఆదరణ కరువైన కుష్ట వ్యాధిగ్రస్తులను, హెచ్ఐవి బాధితులను ఆదుకోవలసిన బాధ్యత ఎంతైన ఉందని గుణదల సోషల్ సర్వీస్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ సునీల్ రాజు అన్నారు. గుణదలలోని సోషల్ సర్వీస్ సెంటర్ (ఎస్ఎస్‌సీ) ఆధ్వర్యంలో మంగళవారం సమీపంలోని కేసరపల్లి లెప్రసీ కాలనీని ఎస్ఎస్‌సీ బృందం సందర్శించి, కాలనీలోని కుష్టు వ్యాధిగ్రస్తుల కుటుంబాలకు నిత్యవసర సరుకులు, వారి పిల్లలకు స్కూల్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫాదర్ సునీల్ రాజు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కుష్టు వ్యాధిగ్రస్తుల కుటుంబాలకు ఎస్ఎస్‌సీ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వారి బిడ్డలను విద్యాపరంగా ప్రోత్సహించటానికి తమ వంతు సహాయ సహకారాలు అందించటం జరుగుతుందన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా... సాయం చేసే చేతులు మిన్న... భారత రత్న మదర్ థెరిస్సా, మానవ సేవ... మాధవ సేవ అన్న వివేకానందుని స్ఫూర్తిని తీసుకొని సోషల్ సర్వీస్ సెంటర్ 4 దశాబ్దాలకు పైగా నిరుపేదల, అణగారిన వర్గాలకు, వ్యాధిగ్రస్తులకు, అగ్ని ప్రమాద, తుఫాన్ బాధితులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. సమాజిక సేవలో భాగంగా 74 మంది వ్యాధిగ్రస్తుల పిల్లలకు స్కూల్ బ్యాగ్స్, బూట్లు, పుస్తకాలు, తదితర వస్తువుల స్కూల్ కిట్స్, కుష్టు వ్యాధిగ్రస్తుల కాలనీలోని 60 మంది కుటుంబాలకు ఎస్ఎస్సి తమవంతు బాధ్యతగా పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఇటువంటి వ్యాధి పీడిత కుటుంబాలకు సమాజిక స్పృహ కలిగిన వారు ముందుకొచ్చి వారికి ఎంతోకొంత సాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ సర్వీసెస్ సెంటర్ అసిస్టెంట్ ఫాదర్ మెరుగుమాల వినోద్, ఎస్ఎస్‌సీ స్టాఫ్, పసల బాలస్వామి, ప్రకాష్, సిబ్బంది, జోసఫ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-కంచికచర్ల: సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేసిన గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ కంచికచర్ల గ్రామ పంచాయితీ పారిశుధ్య సిబ్బంది మంగళవారం మండల అభివృద్ధి అధికారి కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. కంచికచర్ల పట్టణంలో తమ సమస్యల పరిష్కారం కోరుతూ జాతీయ రహదారి పై నినాదాలు చేస్తూ పంచాయితీ పారిశుధ్య సిబ్బంది ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బి. భూషణం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపితంగా ఉన్న పంచాయతీ కార్మికుల జీవితంలో పారిశుధ్యం అంతర్భాగమై అనేక అనారోగ్యములకు గురవుతున్నామని, చాలీ చాలని జీతాలతో సతమతమవు తున్నామని అన్నారు. జీతం కూడా సకాలములో చేతికి అందక నెలల తరబడి బకాయిలు ఉండటంవలన కుటుంబ జీవనాధారం నిమిత్తం అప్పులు చేసి వడ్డీలు చెల్లించలేక అనేక బాధలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే విజయ నగరం జిల్లాలో పారిశుధ్య కార్మికుడు ఆత్మహత్య చేసుకొన్న ఘటన జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ధర్నాకు సంఘీభావంగా కంచికచర్ల పారిశుధ్య కార్మికులు సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టామని అన్నారు. పారిశుధ్య కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని, గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికులకు, గ్రీన్ అంబాసిడర్లకు మరియు టైం స్కేల్ కార్మికులకు సకాలంలో జీతములు చెల్లించాలనీ, పారిశుధ్య విధానంలో టెండర్ల విధానం రద్దు చేసి ప్రస్తుతము పని చేయుచున్న వారందరినీ గ్రామ పంచాయితీ కార్మికులుగా గుర్తించాలనీ డిమాండ్ చేశారు. విజయనగరం జిల్లాలో మరణించిన కార్మికుని కుటుంబంనకు ప్రభుత్వము ఎక్స్ గ్రేషియా చెల్లించాలనీ, గృహ నిర్మాణమునకు సహకరించాలనీ, కుటంబంలో ఒకరికి ఉద్యోగము కల్పించాలనీ కోరారు.

నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. నగరంలోని బందరు రోడ్డులో గల దూరదర్శన్ ఆఫీసు వద్ద జరుగుతున్న కారిడార్ ఫూట్‌పాత్ నిర్మాణ పనులను కమిషనర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల పురోగతిని అంచనా వేసి, నిర్మాణ నిబంధనలను పాటించాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఫూట్‌పాత్ నిర్మాణ రాళ్ళను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నగరంలో ఉన్న అనీ ప్రధాన జంక్షన్లును అభివృద్ధి పర్చేలా నగర పాలక సంస్థ కృషి చేస్తుందని, నగర పరిధిలో రూ.కోట్లు విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ పర్యటనలో నగర పాలక సంస్థ అధికారులు, కాంట్రాక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.